ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.09.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగ్రవాదంపై ద్వంద వైఖరి ఆమోదయోగ్యం కాదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. విద్యా వ్యవస్థలో డిజిటలైజేషన్ ఏకీకరణ ను, కృత్రిమ మేధస్సును ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

3. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు జమ్మూ లోని వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు.

4. బీహార్ లోని రాజ్ గిర్ లో ఈ సాయంత్రం జరిగే పురుషుల ఆసియా కప్ హాకీ చాంపియన్ షిప్ చివరి పూల్ ఎ మ్యాచ్ లో భారత్, కజకిస్థాన్ తో తలపడుతుంది.

**PM TERROR**

ఉగ్రవాదంపై ద్వంద ప్రమాణాలు ఆమోదయోగ్యం కాదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. చైనా లోని టియాంజిన్ లో జరిగిన షాంఘై సహకార సంస్థ SCO శిఖరాగ్ర సమావేశంలో మాట్లాడుతూ మోదీ... పహెల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ కు సంఘీభావం తెలిపిన దేశాలకు కృతజ్ఞతలు చెప్పారు.

**బైట్ ... మోదీ టెర్రర్**

SCO శిఖరాగ్ర సమావేశంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్

లతో మోదీ అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నారు. కాగా, షాంఘై సహకార సంస్థ ప్రకటనలో పహెల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా స్పష్టమైన ఏకీకృత సందేశాన్ని పంపించింది.

NSD

**PM MODI - PUTIN**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈరోజు SCO శిఖరాగ్ర సమావేశంలో వివిధ రంగాల్లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారం గురించి చర్చించారు. రెండు దేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు తమ మద్దతును పునరుద్ఘాటించారు. ఈ ఏడాది చివరలో జరిగే 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశానికి పుతిన్ ను ఆహ్వానించడానికి ఆసక్తిగా ఉన్నానని మోదీ చెప్పారు.

**బైట్ ... మోదీ**

చైనా, జపాన్ లలో తమ పర్యటన ముగించుకున్న తర్వాత ప్రధానమంత్రి ఈరోజు ఢిల్లీకి బయలుదేరారు.

NSD

**DR. S. JAISHANKAR**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు అఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి మావ్ లావి అమీర్ ఖాన్ ముత్తాకీ తో మాట్లాడారు. అఫ్ఘనిస్థాన్ లో సంభవించిన భూకంపంలో ప్రాణ నష్టం జరగడం పట్ల జైశంకర్ సంతాపం తెలియజేశారు. మానవతా సహాయం కింద ఈరోజు కాబూల్ లో వెయ్యి కుటుంబాలకు భారత్ టెంట్లను పంపిణి చేసిందని, అలాగే 15 టన్నుల సహాయ సామాగ్రిని పంపించిందని, రేపటి నుంచి మరింత సహాయ సామాగ్రిని పంపిస్తామని జైశంకర్ సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు.

NSD

**NCERT:**

విద్యా వ్యవస్థలో డిజిటలైజేషన్ ఏకీకరణ ను, కృత్రిమ మేధస్సును ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు . ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి NCERT 65వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా విద్య నాణ్యత , పాఠ్యాంశాల అభివృద్ధిని పెంపొందించడంలో భాగమైన వివిధ కార్యక్రమాలతో పాటు PM eVidya మొబైల్ అప్లికేషన్ , DIK-SHA 2.0 ను ప్రారంభించారు. భారతదేశ విద్యా రంగం పురోగతిలో NCERT పాత్రను కూడా ఆయన ప్రశంసించారు.

**బైట్ ... ధర్మేంద్ర ప్రధాన్**

**NSD**

**బ్రేక్**

**SC-BIHAR SIR**

బీహార్ ఓటర్ల జాబితాకు సంబంధించిన వాదనలు, అభ్యంతరాలు దిద్దుబాట్లను రేపటి నుంచి దాఖలు చేయవచ్చని, అయితే ఓటర్ల జాబితా ఖరారైన తర్వాత మాత్రమే వీటిని పరిగణలోనికి తీసుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై విచారణ సందర్భంగా ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు ఈ విషయం తెలిపింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్ ఫారాలను దాఖలు చేయడానికి చివరి తేది వరకు వాదనలు, అభ్యంతరాలు దాఖలు చేయవచ్చని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసిన విషయాన్ని కోర్టు పరిగణలోనికి తీసుకుంది.

NSD

**AMIT SHAH:**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు జమ్మూ లోని వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. తావి వంతెన వద్ద వరదల వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ఇటీవలి

వరదల్లో తీవ్రంగా నష్టపోయిన చెక్ మాంగూ గ్రామాన్ని కూడా ఆయన సందర్శించారు. బాధిత ప్రజలకు వైద్య సహాయం అందించడంతో పాటు విపత్తు స్పందన దళాలు సహాయ, సహకారాలు పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్నాయని, బాధిత ప్రజల పునరావాసానికి తగిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం కట్టుబడి ఉందని అమిత్ షా సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు.

**NSD**

**PM - SEMICON INDIA**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ రేపు న్యూఢిల్లీలోని యశోభూమిలో సెమికాన్ ఇండియా - 2025ను ప్రారంభిస్తారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో దేశంలో బలమైన , స్థిరమైన సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి సారిస్తారు. సెమికాన్ ఇండియా కార్యక్రమ పురోగతి, స్మార్ట్ తయారీ, పరిశోధన, ఆవిష్కరణలు, కృత్రిమ మేధస్సు, పెట్టుబడి అవకాశాలు, రాష్ట్ర స్థాయి విధాన అమలు వంటి అంశాలపై సమావేశాలు జరుగుతాయి. ఎల్లుండి జరిగే సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారు. 48 దేశాల నుండి సుమారు 2 వేల 500 మందికి పైగా ప్రతినిధులతో సహా 20 వేల మందికి పైగా ఈ సమావేశంలో పాల్గొంటారు.

NSD

**RIJIJU - CHARTI LAL GOEL**

పార్లమెంట్, అసెంబ్లీ లకు ఎన్నికైన నాయకులు చట్ట సభల గౌరవాన్ని కాపాడుతూ ప్రమాణాలు పాటించాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ మొట్టమొదటి స్పీకర్ చార్టీ లాల్ గోయల్ 98వ జయంతి స్మారక కార్యక్రమంలో మాట్లాడుతూ రిజీజు... అనేక మంది రాజకీయ నాయకులు ఈనాడు తమ రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే కఠినంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు, ఎమ్మెల్యేలు పాత తరం నాయకులు నిర్దేశించిన ప్రమాణాలను గుర్తుంచుకోవాలని,

ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలని సూచించారు. చట్ట సభల పని తీరు ప్రజాస్వామ్యంపై ప్రజలకున్న నమ్మకాన్ని కాపాడుతుందని రిజీజు అన్నారు.

NSD

## HOCKEY

బీహార్ లోని రాజ్ గిర్ లో ఈ సాయంత్రం జరిగే పురుషుల ఆసియా కప్ హాకీ చాంపియన్ షిప్ చివరి పూల్ ఎ మ్యాచ్ లో భారత్, కజకిస్థాన్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ నేతృత్వంలో భారతజట్టు నిన్న జపాన్ ను 3-2 తేడాతో ఓడించి సూపర్-4 దశకు ప్రవేశించింది. ఇప్పటి వరకు భారత్ రెండు మ్యాచ్ లను గెలుపొంది ఆరు పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో లోఉంది. పూల్ ఏ చైనా 3 పాయింట్లతో రెండవ స్థానంలో ఉంది.

**NSD**

**CM:**

ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 60 మంది ఎంపీలు ఆత్మ ప్రబోధంతో ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి మనుగడకు ముప్పు ఉందని ఆయన అన్నారు. ఇండి కూటమి అభ్యర్థి మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఓటు వేయాలని ఆయన కోరారు. దేశంలో 64 శాతం మెజారిటీ ప్రజల తరఫున ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల అభ్యర్థిగా తాను పోటీ పడుతున్నట్లు జస్టిస్ B సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియ తిరోగమనాన్ని అరికట్టేందుకు తనవంతు కృషి చేయటానికే తాను పోటీపడుతున్నట్లు చెప్పారు. రాజ్యాంగ వ్యవస్థల ఉనికి , రూపుమార్చుకుంటోందని ఆయన అభిప్రాయపడ్డారు.

**DESK**

Prime Minister Narendra Modi today stated that double standards on terrorism are unacceptable. Delivering his statement at the Shanghai

Cooperation Organisation (SCO) Summit at Tianjin in China, Mr Modi expressed gratitude to the countries that showed solidarity with India after the Pahalgam terror attack.

**(S/B-PM TERROR)**

Prime Minister Modi also exchanged perspectives with Russian President Vladimir Putin and Chinese President Xi Jinping during the SCO Summit.

**<><><>**

The Shanghai Cooperation Organisation (SCO) declaration strongly condemned the terrorist attack in Pahalgam and sent a clear and unified message against terrorism. The 'Tianjin Declaration' released after the Heads of States Council summit also recognized India’s growing contributions to regional cooperation and innovation.

**<><><>**

Prime Minister Narendra Modi and Russian President Vladimir Putin today discussed bilateral cooperation in various sectors on the sidelines of the SCO Summit and expressed satisfaction with the sustained growth in bilateral ties. Both leaders reaffirmed their support for further strengthening of the Special and Privileged Strategic Partnership between the two countries. The Prime Minister conveyed to President Putin that he was looking forward to receiving him in India for the 23rd Annual Summit later this year. The Prime Minister has since emplaned for Delhi after concluding his two-nation visit to China and Japan.

**<><><>**

Union Home Minister Amit Shah today visited the flood-affected areas in Jammu. Mr Shah inspected the damage caused by the flood at the Tawi Bridge. He also visited Chak Mangu, a village worst-hit by the recent floods. In a social media post, Mr Shah said, relief and rescue operations are being carried out in full swing by disaster response forces, along with providing assistance in medical care to the affected people. He said, the Narendra Modi government stands firmly with the affected people and is committed to taking adequate measures for the rehabilitation of the affected people.

**<><><>**

The Election Commission today said, claims, objections, and corrections to Bihar's draft electoral roll can be filed after today but will only be considered after the electoral roll is finalised. This submission was made by the Commission before the Supreme Court during a hearing on the Special Intensive Revision (SIR) of Bihar's electoral rolls. The court took note of the Election Commission's submission, which clarified that claims and objections may be filed up to the last date for filing nomination forms in each assembly constituency. In another case, the Apex Court today rejected a Public Interest Litigation challenging the nationwide rollout of 20 percent ethanol-blended petrol, which alleged that millions of vehicle owners were being forced to use a fuel not designed for their vehicles.

**<><><>**

External Affairs Minister Dr. S. Jaishankar today Spoke with Afghan Foreign Minister Mawlawi Amir Khan Muttaqi and expressed condolences at the loss of lives in the earthquake in Afghanistan. In a social media post Dr. Jaishankar said that India has delivered tents for one thousand families in Kabul today. He informed that 15 tonnes of humanitarian aid has been sent by the Indian Mission from Kabul to Kunar. The Minister assured that further relief material will be sent from India, starting tomorrow.

**<><><>**

In Hockey, India will take on Kazakhstan in the final Pool A match of Men's Asia Cup Championship at Rajgir in Bihar this evening. The Match will be played at 7:30 PM. Led by captain Harmanpreet Singh, the Indian team entered the Super 4 Stage after defeating Japan, 3-2 yesterday. So far, the Indian team has won both of its matches and, with six points, it stands at the top of the points table. China is in second place with three points in Pool A.

**SANJIO EP-I 1.09.2025**

**RIJIJU - CHARTI LAL GOEL**

Parliamentary Affairs Minister, Kiren Rijiju today said that elected leaders should uphold the dignity and standards of the Parliament and Assemblies. Mr Rijiju said this in New Delhi, while addressing the 98th Birth Anniversary Commemoration Ceremony of First Speaker of Delhi Assembly, Charti Lal Goel. Mr Rijiju pointed out that several politicians today give callous statements only for political gains. He advised the newly elected MPs and MLAs to remember and honour the standards set by their predecessors, and preserve the spirit of democracy. The Minister said that the proper functioning of Parliament and State Assemblies safeguards people's trust in democracy.

**[ SB - Kiren Rijiju (mail) ]**

**SANJIO EP-I 01.09.2025**

**PM - SEMICON INDIA**

Prime Minister Narendra Modi will inaugurate Semicon India - 2025 at Yashobhoomi in New Delhi tomorrow. The three-day Conference will focus on advancing a robust, resilient, and sustainable semiconductor ecosystem in the country. It will feature sessions on the progress of the Semicon India Programme, smart manufacturing, innovations in Research and Development and artificial intelligence, investment opportunities, state-level policy implementation, among others. Prime Minister will also participate in the Conference on Wednesday, in which he will participate in CEOs roundtable. Over 20 thousand attendees, including more than two thousand 500 delegates from over 48 countries will participate in the conference. It will also include six countries round table discussions, country pavilions and dedicated pavilions for workforce development and Start-Ups among others. The event will highlight initiatives under the Design Linked Incentive scheme, the growth of the startup ecosystem, international cooperation, and the future roadmap for India's semiconductor sector. Semicon conferences, organized across the world, aim to maximize outreach of the technological advancements in the semiconductor domain as well as the policies of various countries to strengthen their semiconductor ecosystem.

**<><>DIPENDRA/1557**